


రాజశేఖరరావుగారు రాజీనామా చేశారు!

* * *

ఎక్సరీ సైరన్ల మోతలతో, దైరింగ్ చన్న సమ్మర్శతో, సిటీ బస్సుల హడావిడితో, పరుగెత్తే రిక్షా గణగణలతో, హడావిడిగా తిరిగే మనుషుల సందడితో వెలిగి పొంగుతున్న సర్మదింపా ఉంది నీరు.

పది గంటల వేళ, పదిమంది ఆఫీసు చేరే వేళ, పరుగులతో ఉరకలు పెట్టే వేళ తాపీగా, నెమ్మదిగా ఆఫీసు పది కొట్టే వేళ ఖచ్చితంగా ప్రవేశిస్తారు రాజశేఖర రావుగారు. ఖచ్చితమైన పని. ప్రశాంతమైన ప్రవర్తన. కాని, ఆ రోజు ఆయన ఆఫీసులో అడుగు పెట్టేసరికి ఆఫీసంతా దుమారంగా ఉంది. కొత్త ఆఫీసరు వస్తున్నారట.

"ఏమంటావోయ్, రావుగారూ!" పరుగు పరుగున వచ్చాడు కృష్ణమూర్తి. "వస్తాడా? వాడెవడైనా మహానుభావుడు కొత్త ఆఫీసరు." రావుగారి సీటు దగ్గర ఆగి ఒక్క ముక్క చెవిన వేసినట్లు చెప్పాడు. రాజశేఖరరావుగారు తల పైకెత్తి నవ్వారు.

మధ్యాహ్నానికి మరో బులెటిన్.

"గురుడికి శీర్ష ప్రసాదాల మీద మక్కువ జాస్తట. అలా అని నైవేద్యం అనుకునేరు. ఏమంటావోయ్, రావుగారూ! ఈ ఒక్క ముక్క మీ చెవి వేసుకోండి. మళ్ళా నాకు పనులున్నాయి." కృష్ణమూర్తికి తొందర జాస్తి.

చూడుతున్న పుస్తకం దగ్గర వేలు పెట్టి, పెన్సిలు పక్కకు పెట్టి తల పైకెత్తి చూశారు రాజశేఖరంగారు. "కృష్ణమూర్తీ, నీకు ఉద్యోగం ఇచ్చినందుకు ఈ సంస్థ ఒక పొరబాటు చేసిందయ్యా!"

"ఏమిటండీ అది?" కృష్ణమూర్తి కోపంగా అన్నాడు.

"ఉద్యోగ బాధ్యతలకీ, నువ్వు చేస్తున్న పనులకీ లంకె కుదరటం లేదు. నువ్వు చేసే పనులను బట్టయినా నీకు ఉద్యోగాన్ని నిర్ణయించి ఉండవలసింది. లేకపోతే ఉద్యోగంలో నువ్వు చేసే పనులకు సంబంధించినంతవరకే ఎస్టిమేటు చేసి నీకు జీతం నిర్ణయించి ఉండవలసింది. ఎందుకు విలువైన కాలాన్ని వృథాగా పోసుకోలు కబుర్లతో కాలక్షేపం చేస్తావు గానీ, కాస్త దీని ఉప్పు తింటున్నందుకు దీనికి ఉపయోగపడే పని ఒక గంటన్నా చెయ్యి." రాజశేఖరంగారు మందలింపుగా అన్నారు.

కృష్ణమూర్తి కోపంతో విసురుగా వెళ్ళిపోయాడు.

రాజశేఖరంరావుగారు కృష్ణమూర్తిని పిలిచి మళ్ళీ అన్నారు: "ఏమయ్యా, నేను పిలిచినా ఆఫీసు టైములో రాకు. ఈ రకమైన కట్టు కబుర్లు నా కవసరం లేదు."

అతడి మొహం మాడిపోయింది. నిజం నిష్ఠూరమే అయినా, కొన్ని కొన్ని విషయాల్లో చెప్పక తప్పదు. రాజశేఖరంరావుగారు ఒక్కసారి నిట్టూర్పు విడిచి పనిలో మునిగిపోయారు.

* * *

రాజశేఖరంరావుగారికి సంబంధించినంత వరకూ ఆయనకూ, ఆఫీసరుకూ విత్య

